# భారతీయ జనతా పార్టీ

## 11, అశోక్ రోడ్, న్యూ ఢిల్లీ – 110001

పత్రికా ప్రకటన :: జనవరి 20, 2014

భారతీయ జనతా పార్టీకి గత జాతీయ అధ్యక్షులు, ఎం.పి. అయిన శ్రీ ఎం. వెంకయ్య నాయుడు గారు, ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్ బీజేపికి చెందిన 250 మంది సీమాంధ్ర నిర్వాహక సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని విభజించే ప్రక్రియలో సీమాంధ్ర ప్రాంతానికి కూడా న్యాయం చేయాలని కోరుతూ జంతర్ మంతర్ వద్ద ఈ రోజు వారు దర్నా చేసారు. శ్రీ నాయుడు గారి ప్రసంగంలో ఈ క్రింది ముఖ్యాంశాలను ప్రస్తావించారు:-

ఆంధ్ర ప్రదేశ్ విభజన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ తమ అంతరంగిక పార్టీ వ్యవహారంలా పరిగణిస్తూ ఉన్నది. మొత్తం అంశాన్ని వారు దుర్నిర్వహించారు, అంతేగాక వారు ఆ విషయంలో బాధ్యతా రహితంగాను, తెలివితక్కువగాను వ్యవహరిస్తున్నారు. ఆ విషయంపై వారు తాము 2004లో తెలంగాణాను సృష్టిస్తామని హామీతో అధికారంలోకి వచ్చిన తరువాత గత 9 ఏండ్లుగా నిద్రించి, ఇప్పుడు ఉన్నట్టుండి ఎన్నికలకు ముందు, అందులోనూ శ్రీ నరేంద్ర మోడీ గారిని ఎదిరించలేని తరుణంలో, వారు మరలా తెలంగాణాను గురించి మాట్లాడడం ప్రారంభించారు. ఇప్పుడు కూడా ప్రభుత్వానికి దానిపై స్పష్టత లేదు, వారు దానికి కట్టుబడి లేరు.

బీజేపి ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుకు కట్టుబడి ఉన్నదని శ్రీ నాయుడు గారు తెలుపుతూ, సీమాంధ్ర వాసులకు కూడా న్యాయం చేకూరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ విషయంలో విరుద్ధమైన నిర్ణయం ఏమీ లేదు, అలాగే పార్టీ విధానంలో ఎటువంటి మార్పూ లేదు. బీజేపి 10 జిల్లాల తెలంగాణా ఏర్పాటుకు కట్టుబడి ఉన్నదని, మరోసారి స్పష్టం చేసారు. ఇప్పుడు ప్రవేశపెట్టిన బిల్లులో చాలా తప్పిదాలు ఉన్నాయని, అది ఆ రాష్ట్ర ప్రజల ఆవేదనను, ముఖ్యంగా సీమాంధ్ర ప్రజల ఆవేదనను, పట్టించుకోవడం లేదనీ, ఆయన అన్నారు. తెలంగాణా ప్రజల్లో కూడా ఆ బిల్లులోని కొన్ని అంశాలపై సందేహాలు ఉన్నాయని ఆయన అన్నారు.

రాష్ట్ర అసెంబ్లీ అభిప్రాయం సేకరించిన తరువాత కేంద్ర ప్రభుత్వం వివిధ పార్టీల, వ్యక్తుల సుముఖమైన సలహాలను తీసుకొని ఈ ప్రాంతం యొక్క సమస్యలను పరిష్కరించడానికి అవసరమైన సవరణలను బిల్లులో పొందుపరచాలి, అని శ్రీ నాయుడు గారు అన్నారు. బీజేపి ఆలోచన ప్రకారం, రాష్ట్రాన్ని విభజించినప్పటికీ

సీమాంధ్ర ప్రాంతానికి న్యాయం జరగాలని కోరుతున్నది. ఒక వేళ కాంగ్రెస్ గనుక ఈ పని చేయక పోతే, బీజేపి అధికారంలోకి వచ్చిన తరువాత అది ఈ ప్రక్రియను పూర్తి చేస్తుందని ఆయన అన్నారు.

ప్రజలు కొందరు బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించే నాయకులు చేసే రెచ్చగొట్టే వ్యాఖ్యలకు ప్రభావితం కారాదని, తెలంగాణా విషయంలో మద్దతుపలికి ఆ తరువాత తమ అభిప్రాయాలను మార్చిన పార్టీల మాట పట్టించుకోవద్దని శ్రీ నాయుడు గారు అన్నారు. ఎన్నో మనోభావాల ప్రభావాల మధ్య సతమత మయినప్పటికీ బీజేపికి చెందిన సీమాంధ్ర, తెలంగాణా ప్రాంత యూనిట్లు పార్టీ విధానానికి కట్టుబడి ఉండడాన్ని ఆయన ప్రశంసించారు. కేంద్ర పార్టీ నాయకత్వం తెలంగాణా బిల్లును అధ్యయనం చేస్తున్నదనీ, సీమాంధ్ర ప్రాంత పార్టీ అధికారులు చేసిన మౌళిక సలహాలను పరిగణనలోకి తీసుకొంటుందనీ, ఆ బిల్లు పార్లమెంటు ముందుకు వచ్చినపుడు దానికి అవసరమైన సవరణలను ప్రతిపాదిస్తుందనీ శ్రీ నాయుడు గారు సీమాంధ్ర ప్రజలకు హామీ ఇచ్చారు.

అదే అంశంను బీజేపి తలపెట్టి ఉంటే మరో రకంగా వ్యవహరించి ఉండేవారమని, బిల్లు ప్రతిపాదించేముందే వివిధ వర్గాల వారితో సంప్రదింపులు జరిపే వారమని, ముందుగా పాలితపార్టీ యెక్క ప్రజాప్రతినిధులను, నాయకులను ఒప్పించి, ఐ.ఐ.టి., బిజినెస్ స్కూల్స్ లాంటి వాటిని కేటాయించి, విమానాశ్రయాలను, ఇతర మౌళిక వనరులను సీమాంధ్ర ప్రాంతంలో మెరుగుపరిచి, సీమాంధ్ర ప్రజలకు వారి ప్రాంత అవసరాలను భంగం కలుగకుండా, వాటిని కూడా దృష్టిలో పెట్టుకోన్నామనే నమ్మకం కుదిరేలా వ్యవహరించి ఉండేవారమని ఆయన అన్నారు.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పారిశ్రామిక ఆభివృద్ధిని పురమాయించేందుకు, ఉపాదికల్పన మెరుగు పరిచేందుకు, శ్రీ నాయుడు గారు పన్నుల రాయితీలను లేక రద్దును ప్రతిపాదించారు. పరిశ్రమలు పెట్టేట్టు చూస్తామని హామీఇస్తే మాత్రం సరిపోదు, ప్లానింగ్ కమిషన్ యెక్క ఆమోదం, సరిపడే నిధులను కేతాయింపజేయాలి, అని ఆయన అన్నారు. రాష్ట్ర వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి ప్రాంగణాలను ప్రకటించాలని కూడా ఆయన అన్నారు.

ఇప్పుడు అమలులో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు వెటికయితే ఇంకా కేటాయింపులు జరగలేదో వాటి విషయంలో చట్టబద్ధమైన భద్రత కల్పించాలి, ఆ ప్రాజెక్టుల పేర్లను తెలంగాణా బిల్లులో పొందు పరచాలి, ఆ ప్రాజెక్టులు ఏ ప్రభుత్వం అనుమతించినది అయినప్పటికీ వాటిని కొనసాగించాలి, దానికి విభజన తరువాత కూడా రెండు ప్రభుత్వాలు కూడా కట్టుబడి ఉండాలి.

సీమాంధ్ర ప్రాంతానికి జీవనాధారం అయిన పోలవరం ప్రాజెక్టును బహుళ ప్రయోజక ప్రాజెక్టుగా ప్రకటించాలనే డిమాండుకు శ్రీ నాయుడు గారు గట్టిమద్దతు పలికారు. ఆ ప్రాజెక్టు మంచినీటి, సాగునీటి సదుపాయాలను మాత్రమే కాకుండా, విద్యుత్ ఉత్పత్తికి కూడా తోడ్పడుతుంది. ఈ ప్రాజెక్టు 1980లో ప్రారంభం అయింది, దానికి ముగ్గురు ముఖ్య మంత్రులు - శ్రీ చెన్నా రెడ్డి, శ్రీ అంజయ్య, శ్రీ ఎన్.టి. రామారావు గార్లు శంకుస్థాపనలు చేసారని ఆయన గుర్తు చేసారు. ఆంధ్ర ప్రదేశ్ బీజేపి శాఖ దీనిపై మూడు సార్లు తీర్మానం చేసిందని, త్వరితంగా దానిని పూర్తీ చేయాలని కోరుతూ పోరాటాలు కూడా చేపట్టినట్టు ఆయన గుర్తుచేసుకొన్నారు. ఈ విభజనను దృష్టిలో పెట్టుకొని 4–5 యేండ్ల క్రితమే ఈ ప్రాజెక్టు పూర్తీ అయి ఉండవలసిందని శ్రీ నాయుడు గారు అన్నారు. బిల్లులో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూములను, మునక ప్రాంతానికి సంబంధించిన వనరులను కల్పించి, మున్ముందు కోర్టు వివాదాలకు తావు లేకుండా చేయాలి, అని ఆయన అన్నారు.

అందరు హక్కుదారులతో సరైన సంప్రదింపుల తరువాత ప్రభుత్వం సీమాంధ్రకు క్రొత్త రాజధానిని బిల్లులోనే ప్రకటించి దానికి మౌళిక సదుపాయాలు, భవనాలు కట్టేందుకు కావలసిన నిధులను చేకూర్చాలని శ్రీ నాయుడు కోరారు. హైదరాబాదు సీమాంధ్రకు దూరంగా ఉన్నందున అది సీమాంధ్రకు రాజధానిగా ఎక్కువకాలం కొనసాగడం సాధ్యంకానిపని అని ఆయన అభిప్రాయపడ్డారు.

రాష్ట్ర పలుమూలల నుండి వచ్చి హైదరాబాదులో నివసిస్తున్న వారి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ, భద్రత కలిపించాలని, దానికి బీజేపి కట్టుబడి ఉన్నదనీ శ్రీ నాయుడు చెప్పారు. రెండు ప్రభుత్వాల మధ్య ఉద్యోగస్తుల పంపిణీ విషయంలో ఇటీవల జరిగిన రాష్ట్ర విభజనల్లో వ్యవహరించిన తీరును అనుసరించాలని ఆయన అన్నారు.

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుకు తాము సుముఖమేనని చెప్పిన రాజకీయ పార్టీలు మాట మార్చుకోవడాన్ని న్యాయం కాదన్నారు, ఈ సమస్యను పరిష్కరించేందుకు అన్నీ రాజకీయ పార్టీలు, బాధ్యత గల నాయకులు పాటుపడుతూ, ఈ విభజనను ముందుకు నడపాలి, అనికూడా అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్తితులకు పూర్తిగా కాంగ్రెస్ పార్టీ, కేంద్ర ప్రభుత్వాలు బాధ్యులని, కాంగ్రెస్ పార్టీ తమ స్వల్పకాలిక లబ్ధి కోసం బాధ్యతారహిత్యముగాను, ఏకపక్షంగా వ్యవహరిస్తున్నదని, ఆయన అన్నారు.

**ప్రధాన మంత్రి ప్రతిపాదిస్తారు, కానీ ముఖ్య మంత్రి దానిని వ్యతిరేకిస్తారు ... పార్టీ జాతీయ అధ్యక్షులు ప్రతిపాదిస్తారు, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నెరవేరుస్తారు,** అన్న చందంగా ఉన్నది కాంగ్రెస్ పరిస్తితి అని శ్రీ నాయుడు వ్యాఖ్యానించారు. ఇవి కాంగ్రెస్ పార్టీ యెక్క దివాలా తీసిన రాజకీయాలు, అని అన్నారు.

*****